# ఏఎస్ పేట మండలంలో మహానాడు కార్యక్రమం విజయవంతం

### టిడిపి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు



**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, మే 29, (సీమకిరణం న్యూస్) :** ఏఎస్ పేట మండలంలో జరిగిన వర్చువల్ మహానాడు 2026 కార్యక్రమం దిగ్విజయంగా విజయవంతం చేసిన మండల టీడీపీ కుటుంబ సభ్యులకి మండల టిడిపి కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో, ఆనం లీలా కైవల్య మరియు తాళ్లూరి గిరి నాయుడు పర్యవేక్షణలో ఏఎస్ పేట మండల టీడీపీ అధ్యక్షుడు , రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో మండల పరిధిలోని 7 వ మరియు 8 వ క్లస్టర్ పరిధిలో లోని క్లస్టర్స్ ఇంచార్జీలు మరియు కోఆర్డినేటర్స్,యూనిట్ ఇంచార్జీలు, టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ సభ్యులు,టీడీపీ మాజీ సర్పంచులు,సాగు నీటి సంఘం అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు , సభ్యులు,బూత్ లెవెల్ ఏజెంట్స్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులకు మహానాడు 2026 కార్యక్రమం ఏఎస్ పేట మండలంలో ఇంత దిగ్విజయంగా విజయవంతం జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు , కృతజ్ఞతలు మండల కమిటీ తెలియజేశారు. అలాగే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మహానాడు కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఎప్పటికప్పుడు నాయకులకు దిశ నిర్దేశం చేసి మండలంలో విజయవంతం కావడంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కు ఏ ఎస్ పేట మండల టిడిపి నేతలు అబ్బూరి రమేష్ నాయుడు పులిమి సుధాకర్ రెడ్డి కాటంరెడ్డి నరసింహారెడ్డి ఏలూరి మాలాద్రి నాయుడు పైడి శ్రీనివాసులు దేవరాల హాజరతయ్యా అల్లంపాటి మాధవరెడ్డి తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవాలని యత్నించిన వ్యక్తిని కాపాడిన తుగ్గలి పోలీసులు



**తుగ్గలి, మే 29(సీమ కిరణం న్యూస్):**రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించిన ఓ వ్యక్తిని సమయస్ఫూర్తితో స్పందించిన తుగ్గలి పోలీసులు ప్రాణాపాయం నుంచి కాపాడారు. వివరాల్లోకి వెళితే, తుగ్గలి మండల పరిధిలోని రైల్వే ట్రాక్ సమీపంలో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. అదే సమయంలో రైలు వస్తుండటంతో అప్రమత్తమైన పోలీసులు రైల్వే సిబ్బందికి సమాచారం ఇచ్చి రైలును నిలిపివేయించారు. అనంతరం ట్రాక్‌పై ఉన్న వ్యక్తిని సురక్షితంగా బయటకు తీసి ప్రాణాలు కాపాడారు. పోలీసుల సమయస్ఫూర్తి, మానవత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. అనంతరం ఆ వ్యక్తికి కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# తుగ్గలి ఎంఈఓ-1గా ప్రవీణ బాధ్యతల స్వీకారం



**తుగ్గలి మే 29(సీమ కిరణం న్యూస్):**తుగ్గలి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ-1)గా ప్రవీణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంఈఓ-1గా విధులు నిర్వహించిన మాలతి పత్తికొండ మండలానికి బదిలీ కావడంతో, ఆమె స్థానంలో ఆలూరు ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రవీణను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రవీణ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ విద్యా విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం తన ప్రధాన లక్ష్యమన్నారు. ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.అలాగే పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, విద్యార్థుల హాజరు శాతం పెంపు, పదో తరగతి ఫలితాల సాధనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. మండలంలోని ప్రతి పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.

# నూతన ప్యూరిఫైర్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన

### మాజీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి....



**బుక్కరాయసముద్రం మే 29 (సీమ కిరణం న్యూస్):**-బుక్కరాయసముద్రం మండలం సిద్దారంపురం గ్రామంలో లక్ష్మి పార్వతి ఏర్పాటు చేసిన నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన లిమాజీటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి కాటప్పగారి రామలింగారెడ్డి గారు మాట్లాడుతూ వేసవికాలంలో నీటి ఏద్దాడి ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# డోన్ లో శ్రీ శ్రీ శ్రీ శిరిడి సాయిబాబా మందిరానికి రూ:50,116/- విరాళం



**(డోన్ ప్రతినిధి మే 29 (సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో శ్రీశ్రీశ్రీ షిరిడీ సాయిబాబా మందిరమునకు కీర్తిశేషులు ఎస్.కొండయ్య గౌడ్, వారి ధర్మపత్ని కీర్తిశేషులు జయలక్ష్మి దేవి వారి జ్ఞాపకార్థం ఎస్.ఉమామహేశ్వరి, ఎస్.పార్వతి దేవి, ఎస్.గీతా వాణి షిరిడీ సాయిబాబా మందిరములకు విరాళం రూ: 50,వేల నూట పదహారు రూపాయలు సాయిబాబా కమిటీకి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ జాయింట్ సెక్రెటరీ కొండా సురేష్, శ్రీరాములు,మేనేజర్ జీ.వి మోహన్ రెడ్డి, ఎస్.నాగరాజు, పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో వివిధ ప్రభుత్వ సేవలపై సమీక్ష సమావేశం







**వెల్దుర్తి, మే 29,( సీమ కిరణం న్యూస్ ) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం లో జిల్లాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం జరిగింది ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ సేవలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజా సేవల నాణ్యతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐవీఆర్ఎస్, పీపీపీ ఫీడ్‌బ్యాక్ సేవలు, పెన్షన్ల పంపిణీ, సచివాలయ సేవలు మరియు సిబ్బంది.అక్షరాంధ్ర కార్యక్రమం, కౌశలం, మనమిత్ర, యూఎఫ్ఎస్, ఈ-కేవైసీ, పాఠశాల విద్యా డేటా నమోదు, క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు పారదర్శకంగా, సమయపాలనతో చేరేలా అధికారులు కృషి చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. పెండింగ్ అంశాలను వెంటనే పూర్తి చేసి ప్రజల్లో విశ్వాసం పెంచే విధంగా పని చేయాలని తెలిపారు. అదేవిధంగా మండలంలో చేపడుతున్న మొక్కల నాటడం కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ , ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బింగిడొడ్డి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి







### ఐవీఆర్ఎస్, పీపీపీ సేవలు, కౌశలం అక్షర ఆంధ్రపై అవగాహన కార్యక్రమం

**వెల్దుర్తి, మే 29,(సీమ కిరణం న్యూస్ ) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని బింగిడొడ్డి గ్రామంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల (ఎస్‌జీ) కార్యకలాపాలను పరిశీలించి, గ్రామంలో అమలవుతున్న ఐవీఆర్ఎస్, పీపీపీ సేవల పనితీరును ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి సమీక్షించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవల వినియోగంపై అవగాహన కల్పించిన ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, కౌశలం కార్యక్రమం ద్వారా యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి కోరారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా చేరేలా అధికారులు పనిచేయాలని ఎంపీడీవో రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 138 వ ఆత్మబంధు అంత్యక్రియలు నిర్వహించిన ద్రోణాచలం సేవా సమితి







**డోన్ టౌన్, మే 29,(సీమ కిరణం న్యూస్):** వెస్ట్ బెంగాల్, సోదేపూర్ జిల్లా,లేనింఘార్ గ్రామానికి చెందిన అరుణ్ మల్లిక్ అనే యువకుడు గుత్తి దగ్గర పగిడిరాయి వద్ద అనుమానస్పదంగా ఉరి వేసుకొని చనిపోగా రైల్వే జిఆర్పీ పోలీసులు అతని గురించి వివరాలు సేకరించి వారి బంధువులను వెస్ట్ బెంగాల్ నుండి పిలిపించి మృతుడికి పోస్ట్ మార్టం చేయించి అతని అంత్యక్రియలు నిర్వహించడని ద్రోణాచలం సేవా సమితిని కోరగా స్పందించిన సేవా సైనికులు అతని మృతదేహాన్ని తీసుకొని డోన్ హిందూ స్మశాన వాటికలో హిందూ సాంప్రదాయ పద్ధతిలో అతని అంత్యక్రియలు వారి బంధువుల సమక్షంలో నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సైనికులు గురుస్వామి, సుధాకర్,ఫోటోగ్రాఫర్ బాబా, లు పాల్గొన్నారు .

# అన్యాక్రాంతమైన అమ్మవారి భూములు ధర్మకర్తలకు అప్పగించండి



### కలెక్టర్కు ఫిర్యాదు

**అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ మే 29 (సీమ కిరణం న్యూస్):** చోడవరం గ్రామ దేవతలైన మరిడిమాంబ మావుళ్ళమ్మ దుర్గాలమ్మ పరదేశమ్మ ముత్యాలమ్మ పసర మారమ్మ అమ్మవార్లకు చెందిన భూమి ఆక్రమణకు గురైందని వాటిని తిరిగే ఆలయాల చెందేటట్టు చర్యలు చేపట్టాలని స్థానికులైన గూనూరు సూర్యనారాయణ, గూనూరు పెద్ద అచ్చిబాబు, గూనూరు సత్యనారాయణ, సింగంపల్లి రమేష్, చోడవరం సొసైటీ అధ్యక్షులు గూనూరు మూలునాయుడు తదితరులు శుక్రవారం చోడవరంలో జరిగిన ఒక నెల ఒక నియోజకవర్గం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. అమ్మవారి భూమి అమ్మవారికి చెందాలని వారు కోరారు. ఈ సందర్భంగా వివరాలు అందజేస్తూ ఈ ఆలయాలకు అప్పటి విజయనగరం సంస్థానం రాజవంశీయులు ధూప దీప నైవేద్యాలకు, ఆలయ నిర్వహణకు ఘటాల మాన్యం పేరుతో సుమారు మూడు ఎకరాలు విరాళంగా అందించారన్నారు. వాటిలో వాటిలో పాత సర్వే నెంబర్ 173/7సి 263/4లో 2.73. ఎకరాలు, అలాగే 263/5 లో 28 సెంట్లు కలిసి 3.01 ఎకరాలు భూ వసతి ఉందన్నారు., అయితే ఈ దేవతలకు స్థానికులైన బొబ్బిలి అప్పన్న కొన్నాళ్ళు, బొబ్బిలి దాలమ్మ కొన్నాళ్లు అమ్మవారికి సేవ చేసుకుంటూ మాన్యం సాగు చేసుకుని వారిని చెప్పారు. అయితే తదుపరి బొబ్బిలి సింహాచలం అనే వ్యక్తి కూడా అమ్మవారి సేవ చేసుకుంటూ భూమి సాగు చేసుకుంటున్నాడని, ఈ నేపథ్యంలో సింహాచలం వయసు మల్లడంతో అమ్మవారికి సేవలు చేసుకోలేకపోయాడని తెలిపారు. అయితే అతడు ఈ అమ్మవారి మాన్యాన్ని దుర్బుద్ధితో రికార్డులు మార్పు చేసి వేరొకరి పేరు మీద రిజిస్టర్ చేశారని పేర్కొన్నారు. కాబట్టి అక్రమ రిజిస్ట్రేషన్ రోజుపరిచి యధావిధిగా ఆ భూములను ఆలయాలకు చెందిన ధర్మకర్తలకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. జరపాలని కలెక్టర్ స్థానిక అధికారులు ఆదేశించారు.

